అకాలవర్షం.. అన్నదాత ఆగమాగం

- రైతులకు తప్పని 'వరిగోస'
- ఈదురుగాలులకు నేలకొరిగిన పంటలు
- తడిసిన ధాన్యం
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు

ఎరాజ్‌పల్లిలో తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతు


రెంజల్ మండలం తాడ్‌బిలోలి శివారులో నేలకొరిగిన వరి పంట

ధర్పల్లిలో తడిసిన ధాన్యం కుప్పలు

ఆలూర్‌లో తడిసిన ధాన్యం

రాంపూర్ శివారులో తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతు జలంధర్

రుద్రూర్‌లో తడిసిన ధాన్యం కుప్పలు

వడ్ల సంచుల్లోకి నీళ్లు..

వడ్ల సంచులు కాంటా చేసి పెట్టినం. అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయాయి. వడ్ల సంచులు నీళ్లలో సగ భాగం మునిగాయి. శనివారం ఉదయం కురిసిన వర్షానికి వడ్లు కూడా తడిసిపోయాయి. చాలా బాధగా ఉంది. కూలీలతో తడిసిపోయిన వడ్ల సంచులు మళ్లీ గాలికి ఆరబెట్టినం.

-బాబు, రైతు, దోమలెడ్డి, పాతంగల్ మండలం

కోటగిరి/ మోపాల్ (ఖలీల్‌వాడి)/ మోస్రా (చందూర్) / ధర్పల్లి / ఇందల్వాయి/ రుద్రూర్/ బోధన్ రూరల్/రెంజల్/మోర్తాడ్/భీమ్‌గల్/ ఆర్మూర్‌టౌన్/మాక్లూర్/నవీపేట, ఏప్రిల్ 13 : జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో శుక్రవారం రాత్రి, శనివారం ఉదయం అకాల వర్షం కురవడంతో రైతులు నష్టపోయారు. ఈదురుగాలులకు పలు ప్రాంతాల్లో పంటలు నేలకొరిగాయి. విక్రయించేందుకు ఆరబెట్టిన ధాన్యం అకాలవర్షానికి తడిసిపోయింది. ''నిన్న, మొన్నటివరకు భూగర్భజలవనరులు ఇంకిపోయి చేతికి అందే దశకు వచ్చిన వరి పంటకు చివరి తడికి నీరందక కొద్దిమేర పంట ఎండిపోయింది. మిగిలిన పంటను కోత కోసి, విక్రయించేందుకు ఆరబెట్టాం. శనివారం ఉదయం కురిసిన వర్షంతో కుప్పలుగా పోసిన ధాన్యం తడిసింది'' అని రైతులు ఆవేదన చెందారు.

కోటగిరి ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో , మోపాల్ మండలంలోని బోర్గాం (పీ), కంజర, ఇందల్వాయి, డిచ్‌పల్లి, రుద్రూర్ మండలాల్లో అకాల వర్షం కురిసింది. ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

బోధన్, సాలూర మండలాల్లో ధాన్యం కుప్పలు తడిసిపోయాయి. మరికొన్ని చోట్ల కోతకు వచ్చిన వరి నేలకొరిగింది. ధాన్యం నేలపై రాలిపోయింది. చేతికి వచ్చే సమయంలో వర్షం కారణంగా నష్టం వాటిల్లితుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రెంజల్ మండలంలో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసి ముద్దదైంది. ఈదురు గాలులకు వరి పంట నేలకొరిగింది. వర్షానికి దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండలంలో సుమారు 10 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ ఎంఏ ఖలీం తెలిపారు.

వాతావరణలో మార్పుల కారణంగా మోర్తాడ్ మండలంలో ధాన్యం కొనుగోళ్లు నెమ్మదిగా కొసాగుతున్నాయ. సహకార సంఘం పరిధిలోని వడ్యాట్, మోర్తాడ్, తిమ్మాపూర్, పాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. అకాల వర్షాలతో భీమ్‌గల్ మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆర్మూర్‌తోపాటు అలూర్ మండలాల్లో ధాన్యం తడిసిపోయింది. ఆలూర్ సొసైటీ పరిధిలో నాలుగు వేల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. ఇటీవల వంద ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయి. చేతికందిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టగా అకాల వర్షంతో తడిసిపోయింది.

మాక్లూర్, నవీపేట తదితర మండలాల్లోని ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు రైతులు కోరుతున్నారు.

మాక్లూర్‌లో తడిసిపోయిన ధాన్యం

కొనుగోళ్లు ఆలస్యం చేశారు..

అకాల వర్షానికి ధాన్యం మొత్తం తడిసి పోయింది. అధికారులు పట్టించుకోవడంలేదు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని మద్దతు ధర ప్రకటించిన తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ఆలస్యం చేయడంతోనే రైతులు నష్టపోతున్నారు.

- గంగాధర్, కంజర, మోపాల్ మండలం

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

బోధన్ రూరల్, ఏప్రిల్ 13: నాకు ఉన్న ఐదెకరాల్లో వరి పంట సాగుచేశాను. మొన్న కురిసిన అకాల వర్షాలకు కష్టపడి పండించిన ధాన్యమంతా తడిసిపోయింది. ఏం చేయాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ధాన్యం సేకరణలో జాప్యం చేస్తున్నారు. పెట్టుబడి కూడా రాకుండా పోయింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలి. **- రాములు, ఎరాజ్‌పల్లి, బోధన్ మండలం**

కొనుగోళ్లలో సమస్యలు తలెత్తకుండా చూడాలి

నిర్వాహకులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

- **అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్**

ధర్పల్లి, ఏప్రిల్ 13 : ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా చూడాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్ కుమార్ సూచించారు. మండలంలోని హోన్నాజిపేట్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీఏ పీడీ సాయాగౌడ్‌తో కలిసి శనివారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోళ్లు నిబంధనల మేరకు చేపడుతూ వేగవంతంగా పూర్తిచేయాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, ఎంపీడీవో బాలకృష్ణ, ఏవో ప్రవీణ్, ఏపీఎం సునీత, ఏపీవో వినోద, సీసీలు, రైతులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ దాడులు

- ఇతర రాష్ట్రాలకు చెందిన ఎన్‌డీపీఎల్ లిక్కర్ సీజ్
- ఇద్దరి అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

వినాయక్‌నగర్, ఏప్రిల్ 13 : నిజామాబాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్, ఎక్సైజ్ సూపరింటెండ్ ఆదేశాల మేరకు ప్రత్యేక టీములు శనివారం సాయంత్రం నందిపేట్ మండల పరిధిలోని ఓ ఇంటి పై దాడి చేశాయి. మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి అనిల్‌కుమార్ ఇంటిపై చేసిన దాడిలో ఇతర రాష్ట్రాలకు చెందిన ఎన్‌డీపీఎల్ (నాన్ డ్యూటీ పేయిడ్ లిక్కర్) బాటిళ్లను పట్టుకున్నారు. గోవా రాష్ట్రంతో పాటు మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వివిధ కంపెనీల మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్లు వెల్లడించారు. సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా.. నిర్మల్ జిల్లా బాసరకు చెందిన అంబకంటి రాజు మద్యం బాటిళ్లను సరఫరా చేసినట్లు గుర్తించారు. వారిద్దరిపై కేసు నమోదు చేసి, కోర్టుకు తరలించారు. అక్రమ మద్యం నిల్వ, సరఫరా, విక్రయాలు జరిగినట్లు గుర్తిస్తే 1800 4252 523 లేదా 87126 58973 నంబర్లకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

ఏర్గట్ల, ఏప్రిల్ 13: మండలంలోని తడ్‌పాకల్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు అంతర్జాతీయ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. కెనడా దేశం కేంద్రంగా తెలుగుతల్లి, గడుగ్గాయి పత్రికల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఊకొడతారా, బుజ్జాయి కథలు అనే అంశంపై గత వారం ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీల్లో 15 దేశాల నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో తడ్‌పాకల్ పాఠశాలకు చెందిన అక్షయ, వైష్ణవి, రిషిత, హరిణి, రింశా, సుశాంత్, అయాన్, వరుణ్, విజ్ఞాత్రి చెప్పిన కథలు చెప్పారు. వీరి ప్రతిభను గుర్తించి కార్యక్రమ నిర్వాహకులు లక్ష్మీ రాయవరపు (కెనడా), శోభ వేదాంతం ప్రశంసా పత్రాలను అందజేశారని పాఠశాల తెలుగు పండితుడు ప్రవీణ్ శర్మ తెలిపారు. ప్రశంసా పత్రలు అందుకున్న విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ జావిద్, ఉపాధ్యాయులు సుధాకర్, కృష్ణప్రసాద్, రాములు, నాగప్ప, రవి, నరేందర్, గంగాధర్, సుజాత, విజయ అభినందించారు.

విద్యుత్ షాక్‌తో మూడు మేకలు మృతి

వర్ని, ఏప్రిల్ 13 : మండలంలోని కూనిపూర్ గ్రామంలో శనివారం ఉదయం విద్యుత్ షాక్‌తో మూడు మేకలు మృతి చెందాయి. ప్యాట్ల కిష్టయ్యకు చెందిన మేకలు రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి తగిలి షాక్‌తో మృతిచెందాయి. శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో స్తంభానికి ఎర్తింగ్ వచ్చి విద్యుత్ సరఫరా కావడంతో మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. గ్రామంలోని ప్రధాన రోడ్డుకు పక్కనే ఈ స్తంభం ఉంటుందని, మనుషులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు. తనకు సుమారు రూ.25 వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

వర్ని తహసీల్దార్ సస్పెన్షన్

వర్ని, ఏప్రిల్ 13 : నిధుల దుర్వినియోగం అభియోగంపై వర్ని తహసీల్దార్ మోతీసింగ్ సస్పెండ్ అయినట్లు తెలిసింది. ఎడపల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సమయంలో వాల్టాకు చెందిన నిధులను దుర్వినియోగం చేశాడనే ఆరోపణతో ఆయనపై ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఈ మేరకు ఉత్తర్వులను ఆయనకు నేరుగా అందిచేసినట్లు తెలిసింది.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED TEACHERS

★WANTED TEACHERS to teach all subjects from Nursery to X Std E/M Pri-primary 8,000/- to 12,000/- Primary 10,000/- to 14,000/- Upper Primary 11,000/- to 18,000/- High School 15,000/- to 28,000/- Principal 25,000/- 35,000/- Cont:Liberty High School, old NGO Colony, Nizamabad, Cell:7993552268
NTZ-324542

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

WANTED

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కొత్త వంతెనకు మోక్షమెప్పుడో?

- రెండేండ్ల క్రితం భారీ వర్షాలకు కుంగిన బ్రిడ్జి
- గత కేసీఆర్ సర్కారు టెండర్లు పిలిచినా ముందుకు రాని కాంట్రాక్టర్లు

రెంజల్, ఏప్రిల్ 13: మండలంలోని కందకుర్తి గ్రామ సమీపంలో ధర్మాబాద్ – కందకుర్తి ప్రధాన రోడ్డుకు ఆనుకొని గోదావరి వీఐపీ పుష్కర ఘాట్‌కు వెళ్లే మార్గంలో కుంగిపోయిన వంతెనకు మోక్ష మెప్పుడో నని భక్తులు, స్థానికులు ఎదురుచూస్తున్నారు. 2015లో గోదావరి మహా పుష్కరాల సమయంలో రూ.22లక్షల వ్యయంతో వీఐపీ రోడ్డు మార్గంలో ఈ వంతెన నిర్మించారు. రెండేండ్ల క్రితం కురిసిన భారీ వర్షానికి వంతెన కుంగిపోయింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ వంతెనను పునః నిర్మాణానికి సంబంధిత అధికారులు గతేడాది గత కేసీఆర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో తక్షణమే రూ.50లక్షల నిధులను మంజూరు చేసింది. టెండర్లు పిలిచినా పనులు దక్కించుకునేందుకు గుత్తేదార్లు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి స్పందించి వంతెన నిర్మాణ పనులు చేపట్టి వీఐపీ రోడ్డు మార్గాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

కందకుర్తి వీఐపీ పుష్కర ఘాట్ మార్గంలో కుంగిన వంతెన

సైన్స్ పరిజ్ఞానంతో ముందుకు సాగాలి

ధర్పల్లి, ఏప్రిల్ 13 : విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానంతో ముందుకు సాగాలని, మూఢనమ్మకాలతో భయభ్రాంతులకు గురి కావొద్దని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది చెలిమెల రాజేశ్వర్ అన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో పీఎంశ్రీ అడాలసెంట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానంపై శనివారం అవగాహన కల్పించారు. తెలియని విషయాలను మూఢనమ్మకాలుగా భావించి భయాందోళన చెందవద్దని, ప్రతి అంశంలో సైన్స్ పరిజ్ఞానం దాగి ఉంటుందని, దాన్ని పరిశోధించాలని సూచించారు. కార్యక్రమంలో నీరజారెడ్డి, కవితా రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేందర్‌సాహెబ్, ఉపాధ్యాయులు సవితారాణి, మంజుల, కవిత, రాధిక పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బోధన్, ఏప్రిల్ 13: అకాల వర్షం కారణంగా బోధన్ పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ సూచించారు. ముఖ్యంగా పాత ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఏవైనా ఇబ్బందులుంటే మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించాలని ఆయన సూచించారు.

కానూరికి నివాళి

నివాళులర్పిస్తున్న నాయకులు

మాక్లూర్, ఏప్రిల్ 13: అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కానూరి వెంకటేశ్వర్‌రావు 9వ స్మారక సభను మండలంలోని బోర్గాం(కె) గ్రామంలో శనివారం నిర్వహించారు. అరుణోదయ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసు మాట్లాడుతూ కానూరి సాంస్కృతిక సైనికాధిపతిగా పనిచేసి ప్రజాకళాకారులకు స్ఫూర్తినిచ్చారన్నారు. అరుణోదయ ప్రజాసంఘాల నాయకులు దేశెట్టి సాయిరెడ్డి, కృష్ణగౌడ్, ఎస్‌కె.అబ్దుల్, శంకర్, నాగేశ్, గంగాధర్, రాధ, సరోజిని పాల్గొన్నారు.

'అభివృద్ధిని విస్మరించిన ఎంపీ అర్వింద్'

మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

నవీపేట, ఏప్రిల్ 13: ఐదేండ్లుగా ఎంపీగా కొనసాగుతున్న ధర్మపురి అర్వింద్ జిల్లా అభివృద్ధిని విస్మరించారని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

'ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్'

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్13: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఎంపీ అర్వింద్ అన్నారు. పట్టణంలోని మామిడిపల్లిలో ఉన్న ఓ హోటల్‌లో బీజేపీ నాయకులతో కలిసి ఎంపీ శనివారం చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలతో ముచ్చటించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ

- 36 తులాల బంగారం, లక్ష నగదు అపహరణ

వినాయక్‌నగర్, ఏప్రిల్ 13 : నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కంఠేశ్వర్ న్యూహౌసింగ్ బోర్డ్ కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ జరిగింది. రూరల్ ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగి అచ్చన్నగారి సాయిరెడ్డి వినాయక్‌నగర్‌లో నూతన ఇంటిని కొనుగోలు చేశాడు. ఆ ఇంట్లో గృహ ప్రవేశం చేసేందుకు శుక్రవారం ఉదయం అక్కడికి వెళ్లారు. తిరిగి రాత్రి 9 గంటల సమయంలో న్యూహౌసింగ్ బోర్డులోని ఇంట్లోకి వచ్చి ఓ రూంలో నిద్రించారు. అదే ఇంట్లో మొదటి అంతస్తులో ఉన్న మరో బెడ్‌రూమ్ కిటికీ గ్రిల్స్ తొలగించి ఉండడంతో అనుమానంగా లోపలికి వెళ్లి చూశారు. దుండగులు కిటికీలో నుంచి ఇంట్లోకి వచ్చి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. బీరువాలో దాచిన 36 తులాల బంగారు ఆభరణాలతో పాటు సుమారు లక్ష నగదును దోచుకుపోయినట్లు తెలిపారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేశ్ తెలిపారు.

సొంత లాభాల కోసం పార్టీ మారడం సిగ్గుచేటు

సిరికొండ, ఏప్రిల్ 13 : సొంత లాభాల కోసం పార్టీలు మారడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాన్‌సింగ్‌కు సిరికొండ జడ్పీటీసీగా బాజిరెడ్డి గోవర్ధన్ అవకాశం కల్పించి.. ప్రజాసేవ చేయాలని సూచించగా.. అడ్డదారులు తొక్కి, తప్పులను కప్పి పుచ్చుకునేందుకు కాంగ్రెస్‌లో చేరడం సిగ్గుచేటన్నారు. పార్టీ మారినంత మాత్రాన కార్యకర్తలు పార్టీకి నష్టం లేదని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి : ఇద్దరికి తీవ్రగాయాలు

ఇందల్వాయి, ఏప్రిల్ 13 : ఇందల్వాయి ఎన్‌హెచ్–44 జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్సై మనోజ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిపల్లి గ్రామశివారులోని స్టోన్‌క్రషర్‌లో పనిచేసే కార్మికులు నరేందర్, ఆశిష్, బబ్లూ (45) కార్మికులు క్రషర్ వాహనం కోసం బైక్‌పై డీజిల్ తెచ్చేందుకు పెట్రోల్ బంక్‌కు వెళ్లారు. గంగారాం తండా వద్ద ఎదురుగా ఉన్న లారీని ఢీకొట్టడంతో బబ్లూ అక్కడికక్కడే మృతిచెందాడు. నరేందర్, ఆశిష్‌కు గాయాలయ్యాయి. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కార్మికుడు ముత్యాల సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడని, భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిపారు.

'మీరు కుశలమేన' పుస్తకావిష్కరణ

సుభాష్‌నగర్, ఏప్రిల్ 13 : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటీవలె కీర్తి పురస్కారం అందుకున్న డాక్టర్ రామ్మోహన్‌రావు రచించిన 'మీరు కుశలమేన ' పుస్తకావిష్కరణ సభ, అభినందన సభను శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. సైన్స్ ఫలాలు సామాన్యునికి అందాలన్నదే జన విజ్ఞాన వేదిక ఆశయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు నర్రారామారావు, వైద్యులు జయనీ నెహ్రూ, సూరి, కవితారెడ్డి, రాంచందర్‌రావు, వినోద్ కుమార్, ప్రముఖ కవి వీపీ చందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐపీసీఏ ఆధ్వర్యంలో గ్రాండ్ టెస్ట్

డిచ్‌పల్లి, ఏప్రిల్ 13 : గ్రూప్–2, ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఈనెల 14న తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఐపీసీఈ సౌజన్యంతో గ్రాండ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు గిరిజన శక్తి విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీను నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రూప్–2, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎస్సై, కానిస్టేబుల్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అంబేద్కర్ స్టడీసర్కిల్‌కు పుస్తకాల అందజేత

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 13 : జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలో ఉన్న అంబేద్కర్ స్టడీసర్కిల్‌లో డాక్టర్ బీఎన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పుస్తకాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బీఎన్‌రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని, ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని అన్నారు. విద్యార్థులకు ఇంగ్లిష్ గ్రామర్, భారత రాజ్యాంగ పుస్తకాలను అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్టడీసర్కిళ్లలో పుస్తకాలను అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణుప్రసాద్, స్టడీ సెంటర్ డైరెక్టర్ రాజ గంగారాం, కో–ఆర్డినేటర్ సంతోష్, మేనేజర్ రాజేశ్వర్, ఆపరేటర్ వెంకటరమణ , ఉపాధ్యాయుడు రమేశ్ పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారి

ఇందల్వాయి, ఏప్రిల్ 13 : అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమవుతాయని అగ్నిమాపక శాఖ అధికారి సురేశ్ తెలిపారు. వారోత్సవాల పోస్టర్లను నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, డిచ్‌పల్లి సీఐ మల్లేశ్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది వేణు, సురేశ్, జైపాల్, తిరుపతి, మోహన్, అయ్యూబ్ పాల్గొన్నారు.

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్నఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్13: పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఏసీపీ బస్వారెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారులు శనివారం ఆవిష్కరించారు. ఏసీపీ మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. ఫైర్ స్టేషన్ అధికారి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం** – ఖలీల్‌వాడి, ఏప్రిల్ 13 : జిల్లాకేంద్రంలోని పలు ప్రాంతాల్లో నేడు (ఆదివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీ తోట రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకేంద్రంలోని తిలక్ గార్డెన్ ఉపకేంద్రపరిధిలో ఉన్న 11 కేవీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఖలీల్‌వాడి, రాష్ట్రపతిరోడ్, గాంధీచౌక్, నెహ్రూపార్క్, హెడ్ పోస్టాఫీస్, కూమార్‌గల్లీ, హతాయ్‌గల్లీ, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, సరస్వతీనగర్, ప్రగతి నగర్, పోచమ్మగల్లీ, ద్వారకానగర్‌లో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.
- **చలివేంద్రం ప్రారంభం** – రుద్రూర్, ఏప్రిల్ 13 : మండలకేంద్రంలోని ఆర్ఎన్‌సీ కాలనీలో ప్రధాన రహదారి పక్కన యువకులు చలివేం